
# చైతన్య గళం
తెలుగు దిన పత్రిక





సంచిక : 207 సంపుటి : 1 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ శుక్రవారం 29-8 -2024 వెల : .రూ. 5.00


## హైడ్రా కోరలు మరింత పదను



- మరిన్న అధికారాల అప్పగింత దిశగా ప్రభుత్వం
- ఉన్నతస్థాయి సమీక్షలో సిఎస్ శాంతి కుమారి

హైదరాబాద్,
ప్రభుత్వ స్థలాల పరిరక్షణ బాధ్యతలను పూర్తి స్థాయిలో హైడ్రాకు అప్పగించేందుకు విధి విధానాలను రూపొందిస్తున్నట్టు సిఎస్ శాంతికుమారి తెలిపారు. చెరువుల ఆక్రమణల తొలగింపు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణపై గత కొన్ని రోజులుగా రాష్ట్ర హైకోర్టు జారీ చేసిన ఆదేశాలను పరిగణనలోకి తీసుకుంటూ సమగ్ర కార్యాచరణ

-మిగతా 2 లో

## స్థానిక సంస్థల ఎన్నికలకు రంగం సిద్ధం



- కలెక్టర్లతో తెలంగాణ కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్

హైదరాబాద్,
తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. ఈ క్రమంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ పార్థసారథి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఓటర్ జాబితా, పోలింగ్ బూత్?ల ఏర్పాటుతో పాటు ఇతర అంశాలపై చర్చించారు. రానున్న నాలుగైదు నెలల వ్యవధిలో స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేసేందుకు అందరూ సమాయత్తం కావాలని ఈ సందర్భంగా

-మిగతా 2 లో




## హైడ్రా పేరుతో అవినీతి చేస్తే
# ఖబర్దార్

డబ్బులు వసూలు చేస్తే తాట తీస్తామని సిఎం హెచ్చరిక

- విజిలెన్స్ పెట్టాలని అధికారులకు ఆదేశాలు
- అక్రమ నిర్మాణాలకు అనుమతించిన అధికారులపై హైడ్రా నజర్

29,ఆగష్టు (చైతన్యగళం –హైదరాబాద్,
హైడ్రా పేరు చెప్పి కొందరు అవినీతికి పాల్పడుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గతంలో ఇచ్చిన నోటీసులను అడ్డుపెట్టుకొని డబ్బులు అడుగుతున్నట్లు తెలిసిందన్నారు. అమాయకులను భయపెట్టి డబ్బు వసూలు చేస్తున్నారని, కొన్ని చోట్ల రెవెన్యూ,

-మిగతా 2 లో






## తండ్రి కేసీఆర్‌ను కలిసిన కవిత

- గుండెలకు హత్తుకున్న కెసిఆర్
- ఇద్దరిలోనూ భావోద్వేగ క్షణాలు

29,ఆగష్టు (చైతన్యగళం –గజ్వేల్,
ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బెయిల్ వచ్చిన తరువాత ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ని గురువారం కలిశారు. హైదరాబాద్ నుంచి ఉదయాన్నే బయల్దేరిన ఆమెఎర్రవల్లిలో ఉన్న ఫాంహౌజ్‌కి చేరుకున్నారు. ఆమె వెంట భర్త అనిల్, కుమారుడు కూడా ఉన్నారు. ఆమెకు కేసీఆర్ కుటుంబ సభ్యులు ఆత్మీయ స్వాగతం పలికారు. కవితకు బెయిల్ రావడంపై కేసీఆర్ హర్షం వ్యక్తం

-మిగతా 2 లో



## ఫోర్త్ సిటీ పేరుతో ప్రభుత్వ భూములు కొల్లగొట్టే కుట్ర

- త్వరలోనే వివరాలు బయట పెడతాం
- మాజీమంత్రి హరీష్ రావు వెల్లడి

29,ఆగష్టు (చైతన్యగళం –హైదరాబాద్,
ఫోర్త్ సిటీ పేరుతో ప్రభుత్వ భూములు కొల్లగొట్టే కుట్ర జరుగుతోందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సంచలన ఆరోపణలు చేశారు. దీనికి సంబంధించి తమవద్ద ఆధారాలు ఉన్నాయని, సమయం వచ్చినప్పుడు వెల్లడిస్తామని అన్నారు. కందుకూరులో 385 ఎకరాలు

-మిగతా 2 లో



## సీఎం రేవంత్‌కు సుప్రీం చివాట్లు

- కవిత బెయిల్ వ్యాఖ్యలపై దుమారం
- సీఎం స్థాయి వ్యక్తి చేసే వ్యాఖ్యలేనా
- ఓటుకునోటు కేసు సందర్భంగా ధర్మాసనం ఆగ్రహం

న్యూఢిల్లీ,
ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు బెయిల్ వచ్చిన విషయంలో సిఎం రేవంత్ రెడ్డి చేసిన

-మిగతా 2 లో

## పూర్తి స్థాయిలో ఎస్సీ, ఎస్టీ
# సబ్ ప్లాన్ అమలు

- సబ్‌ప్లాన్ అమలుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి
- దళిత గిరిజన జీవితాల్లో మార్పు వచ్చేలా చర్యలు
- ఉన్నతస్థాయి సమీక్షలో డిప్యూటి సిఎం భట్టి



29,ఆగష్టు (చైతన్యగళం హైదరాబాద్,
ఎస్సీ ఎస్టీల జీవితాల్లో వెలుగులు నింపడానికి ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు వచ్చిన ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని వంద శాతం పూర్తి స్థాయిలో అమలు చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు–

-మిగతా 2 లో



## పేదల ఇళ్ల జోలికి వస్తే ఖబర్దార్

-ఎంపి ఈటెల రాజేందర్ హెచ్చరిక

హైదరాబాద్,
పేదల ఇండ్ల జోలికి వస్తే సహించేది లేదని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ పరిధి బోయిన్ చెరువును(ఃనీఎతిని జూనీనిట) ఎంపీ ఈటల రాజేందర్, డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్‌లు సందర్శించారు. గత 40 సంవత్సరాలకు పైబడి ఇక్కడ కూలి పని చేసుకుంటు జీవిస్తున్నామని స్థానికులు ఆయనకు వివరిం చారు. అప్పటి నుంచి మున్సిపల్ ట్యాక్స్

-మిగతా 2 లో

## సీఎం సోదరుడికి హైడ్రా నోటీసులు



- రేవంత్ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం
- ఫ్టీఎల్, బఫర్ జోన్‌లలో ఉన్న నిర్మాణాలకు నోటీసులు
- దుర్గం చెరువు ఎఫ్టీఎల్ పరిధిలో పలు నిర్మాణాలకు అందచేత

హైదరాబాద్,
చెరువుల కబ్జాలపై రేవంత్ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌లలో ఉన్న నిర్మాణాలకు నోటీసులు అందజేసింది. శేరిలింగంపల్లి మండల పరిధిలోని 5 చెరువుల పరిధిలోని ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌లలో నిర్మాణాలకు నోటీసులు జారీ చేసింది. 5 చెరువుల పరిధిలో 204 నిర్మాణ యజమానులకు నోటీసులు జారీ చేసింది. దుర్గం చెరువు ఎఫ్టీఎల్ పరిధిలో నెక్టర్స్ కాలనీ, డాక్టర్స్ కాలనీ,కావూరి హిల్స్, అమర్ సొసైటీ వాసులకు 77 నోటీసులు అందజేసింది.

-మిగతా 2 లో

## స్థానిక సంస్థల ఎన్నికలకు రంగం సిద్ధం

(మొదటి తరువాయి)

కలెక్టర్లను కమిషనర్ ఆదేశించారు. కాగా, మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది. మొదట సర్పంచ్, తర్వాత జెడ్పీ, ఎంపీటీసీ ఆ తర్వాత మునిసిపల్ ఎన్నికలు నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 6వ తేదీన ఎన్నికల షెడ్యూల్ డ్రాఫ్ట్ నోటిఫికేషన్, 21వ తేదీన ఫైనల్ ఓటర్ లిస్ట్?ను ఎన్నికల సంఘం ప్రకటించనుంది. ఒక్కో పోలింగ్ కేంద్రం పరిధిలో 600 ఓటర్లు.. 650 ఓట్లు దాటితే అదనపు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఈసీ డిసైడ్ అయ్యింది. లోకల్ బాడీ ఎన్నికలకు ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టడంతో రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు ఎన్నికలకు సిద్ధం అవుతున్నాయి. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మెజార్టీ సీట్లు దక్కించుకోవాలని వ్యూహాలు మొదలుపెట్టగా.. బీఆర్ఎస్, బీజేపీ లోకల్ బాడీ ఎన్నికల్లో సత్తా చాటేందుకు ప్రణాళికలు రచిస్తున్నాయి.

## తండ్రి కెసిఆర్‌ను కలిసిన కవిత

(మొదటి తరువాయి)

చేశారు. కేసీఆర్.. కవితను చూసిన వెంటనే ఆమెను గుండెలకు హత్తుకున్నారు. ఈ సందర్భంగా ఇరువురు భావోద్వేగానికి లోనయ్యారు. అనంతరం ఆమె కేసీఆర్ పాదాలకు నమస్కరించారు. ఓ వైపు అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయంపాలవ్వడం, మరోవైపు కవిత అరెస్ట్, ఇంకోవైపు లోక్ సభ ఎన్నికల్లో సున్నా సీట్లకు పరిమితం కావడంతో బీఆర్ఎస్ శ్రేణులు నిరాశలో మునిగిపోయాయి. అయితే చాన్నాళ్ల తరువాత కేసీఆర్ ముఖంలో ఇవాళ ఉత్సాహం, సంతోషం కనిపించిందని ఆ పార్టీ నేతలు అంటున్నారు. కవితను అక్రమంగా నిర్బంధించారని చివరికి సత్యమే గెలిచిందని చెబుతున్నారు. కవిత రాకతో ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసం కోలాహలంగా మారింది. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి తదితరులు ఉన్నారు. అయితే జీవన్ రెడ్డి కవిత కాళ్లకు నమస్కారం చేయడం విమర్శలకు దారితీస్తుంది. కవిత ఇంట్లోకి ప్రవేశించే ముందు అక్కడే ఉన్న జీవన్ రెడ్డి ఆమెకు పాదాభివందనం చేశారు.

## సీఎం రేవంత్‌కు సుప్రీం చివాట్లు

(మొదటి తరువాయి)

వ్యాఖ్యలపై సుప్రీం ధర్మాసనం తీవ్రంగా స్పందించింది. కేసీఆర్, కేంద్రంలోని అధికార బీజేపీ మధ్య డీల్ కుదరడంతోనే బెయిల్ వచ్చిందంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్ట్ స్పందించింది. వ్యక్తులు, రాజకీయ పార్టీల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని నిందితులకు తాము బెయిల్ ఇస్తామా అని ప్రశ్నించింది. 2015 నాటి ఓటుకు నోటు కేసును మధ్యప్రదేశ్‌కు బదిలీ చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా న్యాయమూర్తులు జస్టిస్ బైఆర్ గవాయ్, పీకే మిశ్రా, కేవీ విశ్వనాథన్‌లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను న్యాయమూర్తులు తప్పుబట్టారు. సీఎం రేవంత్ రెడ్డి తరపున వాదించిన లాయర్లు ప్రశ్నించారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి సుప్రీంకోర్టు పట్ల గౌరవంతో ఉండాలని, రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఎంత మాత్రం సరికాదని కోర్ట్ వ్యాఖ్యానించింది. 'ఇలాంటి ప్రవర్తన కలిగిన వ్యక్తి సీఎం పదవిలో ఉన్నారు. కాబట్టి కేసును బదిలీ చేయాలంటూ పిటిషనర్ కోరినట్టు వేరే రాష్ట్రానికి బదిలీ చేయమంటారా?' అంటూ అడ్వకేట్లు ముకుల్ రోహత్గీ, సిద్దార్థ్ లూథ్రాలను న్యాయమూర్తులు ప్రశ్నించారు. మరోసారి ఇలా జరగదని వారు కోర్టుకు హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చేసిన ప్రకటనలు బహిరంగంగా ప్రచురితమయ్యాయని, పోలీసులు ఏదైనా చేస్తే వారిని వీధిలో కొడతారేమో అని సుప్రీంకోర్ట్ వ్యాఖ్యానించింది.

## పేదల ఇళ్ల జోలికి వస్తే ఖబర్దార్

(మొదటి తరువాయి)

రసీదులు, విత్యుల్ బిల్లుల రసీదులు ఆయనకు చూపించారు. ప్రస్తుతం రెవెన్యూ విభాగం అధికారులు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ పరిధి అంటూ నోటీసులు ఇస్తున్నారని ఎంపీతో స్థానికులు వాపోయారు. అనంతరం ఎంపీ ఈటల మాట్లాడుతూ.. కూలి పని చేసుకొని జీవించే నిరుపేదలు 1980 నుంచి ఇండ్లు కట్టుకొని నివాసముంటున్న వారికి ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ నేతృత్వంలో రెవెన్యూ అధికారులు నోటీసులు జారీ చేయడం శోచనీయం అన్నారు. ఇక్కడి పేదలు ఇండ్లు కట్టుకున్నప్పుడు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వానికి కనిపించలేదా అని ఆయన ప్రశ్నించారు. పేదల ఇండ్లకు హైడ్రా(ఊఎటతీజీ) పేరుతో ఆటంకం కల్పిస్తామంటే ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు.

## సీఎం సోదరుడికి హైడ్రా నోటీసులు

(మొదటి తరువాయి)

పలు ఇళ్లకు నోటీసులను సైతం శేరిలింగంపల్లి రెవెన్యూ సిబ్బంది అంటించారు. నెల రోజుల గడువు ఇస్తూ ఎఫ్‌టీఎల్‌ను ఆక్రమించి కట్టిన నిర్మాణాలను స్వచ్ఛందంగా కూల్చివేయాలని నోటీసుల్లో అధికారులు స్పష్టం చేశారు. దుర్గం చెరువులో ఒక్కరోజే నాలుగు కాలనీల్లోని వందల ఇళ్లు, వాణిజ్య సముదాయాలకు రేవంత్ ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది. వాల్టా చట్టంలోని సెక్షన్ 23(1) కింద నోటీసులు జారీ చేయడం జరిగింది. యజమానులు కూల్చుకుంటే ఓకే.. లేని పక్షంలో తామే కూల్చివేతలు చేపట్టాల్సి ఉంటుందని నోటీసుల్లో హెచ్చరికలు జారీ చేసింది. హైడ్రా కమిషనర్ రంగనాథ్.. ఎన్ కన్వెన్షన్ కూల్చివేత తర్వాత పెద్దగా బయటకు వచ్చింది లేదు. కార్యాలయంలోనే ఉంటూ అధికారులతో సమావేశాల మీద సమావేశాలు నిర్వహిస్తున్నట్టుగా వార్తలొచ్చాయి. అందరూ అనుకున్నట్టే జరిగింది. మరో బాంబ్ పేల్చేందుకు కాస్త సమయం తీసుకుంటున్నారని అంతా భావించారు. చివరకు అదే జరిగింది. మొత్తానికి హైడ్రా పెద్ద బాంబే పేల్చింది. చెరువుల పరిధిలో 204 నిర్మాణ యజమానులకు నోటీసులు జారీ చేయడమే కాకుండా 'మీరు కూల్చేస్తారా? లేదంటే మమ్మల్ని కూల్చేయమంటారా?' అంటూ అల్టిమేటమ్ జారీ చేశారు. చెరువుల కబ్జాలపై సీరియస్‌గా ఉన్న రేవంత్ సర్కార్ సంచలన నిర్ణయాలకు ఏమాత్రం వెనుకాడటం లేదు. స్వయానా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి ఉంటున్న ఇంటికి నోటీసులను అంటించి షాక్ ఇచ్చారు. తప్పు చేస్తే సోదరుడైనా వదిలేది లేదని రేవంత్ తేల్చి చెప్పారు. మాదాపూర్ అమర్ కో-ఆపరేటివ్ సొసైటీలో తిరుపతి రెడ్డి ఉంటున్న అ÷-దదె ఇల్లు, కార్యాలయం దుర్గంచెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నట్లు రెవెన్యూ అధికారులు ఆ నోటీసుల్లో స్పష్టం చేశారు.

# హైడ్రా కోరలు మరింత పదను

(మొదటి తరువాయి)

ప్రణాళిక రూపొందించేందుకై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా,ఓ.ఆర్.ఆర్ పరిధిలోని అన్ని చెరువులు, పార్కులు, నాలాలతో పాటు అన్ని చెరువుల ఆక్రమణల తొలగింపు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణపై చర్చించారు. ప్రభుత్వ స్థలాలు, చెరువులు ఆస్తుల పరిరక్షణకై హైడ్రాకు మరిన్ని అధికారులను,సిబ్బందిని అప్పగించేందుకు చేపట్టాల్సిన్న చర్యలపై సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి ఇంటలీజెన్స్ డీజీ శివధర్ రెడ్డి, శాంతి భద్రతల విభాగం అడిషనల్ డీజీ మహేష్ భగవత్, మున్సిపల్ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, అడిషనల్ అడ్వకెట్ జనరల్ రజనీకాంత్ రెడ్డి, ఎసిబి డైరెక్టర్ తరణ్ జోషి, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, చెరువులు, కుంటలు, పార్కులు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణల తొలగింపుపై ప్రస్తుతం నీటిపారుదల శాఖ, జీహెచ్ఎంసీ, పురపాలక శాఖ, పంచాయితీ రాజ్, వాల్టా తదితర విభాగాలు వేర్వేరుగా నోటీసులు జారీ చేస్తున్నారని, దీనిని నివారించటానికి, ఓ.ఆర్.ఆర్.పరిధిలో అన్ని విధాలా ఆక్రమణల తొలగింపు నోటీసులను హైడ్రా ద్వారానే చేపట్టేందుకు విధి విధానాలు ఖరారు చేయాలని మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శిని ఆదేశించారు. జీ.హెచ్,ఎంసీ, ల్యాండ్ ఎంక్రోచ్‌మెంట్ ఆక్ట్, వాల్టా చట్టం, నీటిపారుదల శాఖ చట్టాల ద్వారా జారి చేసే అన్ని రకాల నోటీసులు, తొలగింపులన్నీ పూర్తిగా ఒకే విభాగం హైడ్రా పరిధిలోకి తేనున్నట్టు వివరించారు. హైడ్రాకు కావాల్సిన అదనపు అధికారులు, సిబ్బందిని త్వరలోనే కేటాయించనున్నట్టు తెలిపారు. ఎఫ్.టీ.ఎల్, నాలా ఎంక్రోచ్మెంట్, , ప్రభుత్వ కాళీ స్థలాలు, పార్కుల పరిరక్షణ లను హైడ్రా పరిధిలోకి తేనున్నామని చెప్పారు. గండిపేట, హిమాయత్ సాగర్ చెరువుల పరిరక్షణ కూడా జల మండలి నుండి హైడ్రా పరిధిలోకి తేనున్నామని వెల్లడించారు. హైడ్రా ఆధ్వర్యంలో మొత్తం 72 బృందాలు ఏర్పాట య్యాయని, వీటిని మరింత బలోపేతం చేయడానికి కావాల్సిన పోలీస్, సర్వే, నీటిపారుదల శాఖల నుండి అధికారులు, సిబ్బందిని త్వరితగతిన కేటాయించనున్నట్టు సి.ఎస్. తెలిపారు. ఈ సమావేశంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్, రంగారెడ్డి జిలా కలెక్టర్ శశాంక, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పొత్రు, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి లు పాల్గొన్నారు.

# హైడ్రా పేరుతో అవినీతి చేస్తే ఖబర్దార్

(మొదటి తరువాయి)

మున్సిపల్, ఇరిగేషన్ అధికారులపై కూడా ఫిర్యాదులు వచ్చాయని సీఎం చెప్పారు. అక్రమంగా డబ్బు వసూలు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వసూళ్లకు పాల్పడే వారిపై దృష్టి పెట్టాలని ఏసీబీ, విజిలెన్స్ అధికారులను సీఎం ఆదేశించారు. ఇదిలావుంటే గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రభుత్వ ఆస్తులు, చెరువులు, కుంటలు, నాలాల పరిరక్షణే ధ్యేయంగా ఏర్పాటైన హైడ్రాకు స్వేచ్ఛ ఉండటంతో జెట్ స్పీడ్‌లో దూసుకెళ్తుంది. తన, మన అనే భేదం లేకుండా అక్రమణ అని తేలితే చాలు యాక్షన్‌లోకి దిగి పని పూర్తి చేస్తోంది. గంటల వ్యవధిలో పెద్ద పెద్ద భవంతులను నేలమట్టం చేస్తోంది. హైడ్రా దూకుడుతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఎప్పుడు ఎక్కడి నుండి వచ్చి తమ అక్రమ కట్టడాలను నేల మట్టం చేస్తారోనని భయంతో గజ గజ వణికిపోతున్నారు అక్రమణదారులు. ఏర్పాటైన రోజుల వ్యవధిలోనే తన విధానమేంటో స్పష్టం చేసిన హైడ్రా.. సామాన్య ప్రజల నుండి బడా నేతలు, సెలబ్రెటీలకు చెందిన అక్రమ కట్టడాలను కూల్చి పడేసింది. అయితే, కూల్చివేతల సమయంలో ొన్ని చోట్ల హైడ్రాకు ఇబ్బందులు ఎదురు అవుతున్నాయి. అధికారులు అనుమతి ఇస్తేనే తాము నిర్మించుకున్నామని.. ఇందులో తమ తప్పేముందని హైడ్రా అధికారులను నిలదీస్తున్నారు పలువురు నిర్మాణదారులు. ఈ క్రమంలో హైడ్రా మరో కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో అక్రమ నిర్మాణాలకు అనుమతులిచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని హైడ్రా డిసైడ్ అయినట్లు సమాచారం. మొదటి స్టేజ్‌లో భాగంగా ఎఫ్టీఎల్ పరిధిలో కట్టడాలకు అనుమతులు ఇచ్చిన అధికారులపై యాక్షన్ తీసుకోవాలని ఫిక్స్ అయ్యిందట హైడ్రా. అనంతరం బఫర్ జోన్లలో నిర్మాణలకు అనుమతులిచ్చిన అధికారుల వివరాలు సేకరించి వారిపై చర్యలు తీసుకునేందుకు సిద్ధం అయినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా ఆరుగురు అధికారులపై క్రిమినల్ కేసుల నమోదుకు హైడ్రా సిఫార్స్ చేసినట్లు సమాచారం. చందానగర్ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్, హెచ్ఎండీ అసిసెంట్ ఎ÷-లానింగ్ ఆఫీసర్, గండిపేట సూపరింటెండెంట్, నిజాంపేట మున్సిపల్ కమిషనర్, సర్వేయర్, నిజాంపేట ఎమ్మార్వోలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సైబరాబాద్ కమిషనర్‌కు హైడ్రా సిఫార్స్ చేసినట్లు సమాచారం. ఇప్పటి వరకు అక్రమ కట్టడాలను కూల్చిన హైడ్రా.. ఇకపై ఇల్లీగల్ కన్ స్ట్రక్షన్స్‌కు పర్మిషన్ ఇచ్చిన అధికారులపై చర్యలకు సిద్ధం కావడంతో సంబంధిత శాఖ అధికారుల్లో దడ మొదలైంది.

### ఫోర్త్ సిటీ పేరుతో

# ప్రభుత్వ భూములు కొల్లగొట్టే కుట్ర

(మొదటి తరువాయి)

సర్వే నంబర్ 9లో ప్రభుత్వ భూమిని కొల్లగొట్టడానికి సర్వే చేస్తున్నారని.. తుక్కుగూడలో 25 ఎకరాలు సర్వే నంబర్ 895లో పేద రైతుల దగ్గర బినామీల పేరుతో తీసుకుంటున్నారని.. ముచ్చర్లలో ప్రభుత్వంలో పెద్దలుగా చలామణీ అవుతున్న తమ్ముళ్ల పీఏల పేరుమీద భూములు కొంటున్నారన్నారు. సమయం వచ్చినప్పుడు అన్ని వివరాలు బయటపెడుతానన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ మెజారిటీ తగ్గిందని.. రేవంత్ రెడ్డి దగ్గర ఉండి డీకే అరుణను గెలిపించారని విమర్శించారు. మోదీతో మాట్లాడుకొని వచ్చి తెలంగాణలో బీజేపీ ఎంపీలను రేవంత్ రెడ్డి గెలిపించారన్నారు. రుణమాఫీపై తాము రిపోర్ట్ ఇస్తే రేవంత్ రెడ్డి సీఎం పదవిలో ఉండి ఎందుకని ప్రశ్నించారు. ప్రజల కోసం పోరాడే బాధ్యతను ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి ఇచ్చారన్నారు. సీఎం స్థాయిలో ఉండి సుప్రీంకోర్టు తీర్పును తప్పుబట్టడం నేరమని హరీశ్‌రావు అన్నారు. వక్రబుద్ధి ఉంటే అన్ని వంకరగా కనిపిస్తాయని.. ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డికి బెయిల్ బీజేపీ ఇస్తేనే వచ్చిందా..? అంటూ ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డికి సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసిందన్నారు. కవిత బెయిల్ విషయంలో న్యాయం, ధర్మం గెలిచిందని.. ఈడీ, సీబీఐపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసిందన్నారు. సిసోడియాకు బెయిల్ వస్తే బీజేపీతో పోరాటం.. కవితకు బెయిల్ వస్తే బీజేపీతో లాలూచీనా..? అంటూ నిలదీశారు. కవితకు బెయిల్ రావడాన్ని కేశవరావు స్వాగతించారన్నారు. బుద్ధ భవన్, జీహెచ్ఎంసీ కార్యాలయం నాలాపై ఉన్నాయని.. మొదట వాటిని కూల్చాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. తమ ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి భవనాలు ఎలా కూలగొడుతారని ప్రశ్నించారు. నెక్లెస్ రోడ్, లుంబినీ పార్క్, హోటల్స్, క్లబ్స్ దేని కింద ఉన్నాయని ప్రశ్నించారు. మీర్‌ఆలం, ఉప్పల్, రామంతాపూర్ చెరువులో పెద్దపెద్ద టవర్లు ఉన్నాయని.. అవన్నీ పట్టాభూములు.. వారికి పరిహారం ఇవ్వాలన్నారు. మంత్రి పొంగులేటి నివాసం నుంచి డ్రైనేజీ నీళ్లు ఎక్కడికి పోతున్నాయని.. ముఖ్యమంత్రి పరోక్షంగా తనమంత్రిని తిడుతున్నారా? అంటూ చురకలంటించారు. ప్రతిపక్షాలను టార్గె÷ట్ చేయడం మంచిదికాదన్నారు. చిత్తశుద్ధి ఉంటే హైడ్రా పరిధిలోని ఆక్రమణలు కూల్చివేయాలన్నారు. చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్, నాలాలపై ఉన్న ఆస్తులను కూల్చివేయాలన్నారు. కాళేశ్వరం మరమ్మతుల విషయంలో నాకే అవకాశం ఇస్తామన్నారని.. నేను సిద్ధపడితే రేవంత్‌రెడ్డి తోక ముడిచారని విమర్శించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి భూమిపూజ చేస్తే మంత్రులు కూడా లేరన్నారు.

# పూర్తి స్థాయిలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలు

(మొదటి తరువాయి)

ప్రణాళికల గురించి వివిధ శాఖల ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్ష సమావేశం నిర్వహించారు. సబ్ ప్లాన్ చట్టాన్ని తీసుకొచ్చిన స్ఫూర్తిని కొనసాగించే విధంగా అధికారుల పని విధానం ఉండాలని దశ దిశా నిర్దేశం చేశారు. అన్ని శాఖల్లో ఉన్న అధికారులు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని అర్థం చేసుకొని చట్టం ప్రకారం వారి నిధులను వారికే ఖర్చు పెట్టాలని సూచించారు. ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని సీరియస్ గా అమలు చేయడానికి ఉన్నత అధికారులు సాధ్య సాధ్యాలను దృష్టిలో పెట్టుకొని మేధోమధనం చేసి యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని ఆదేశించారు. ఎస్సీ ఎస్టీ సబ్ ఎ÷-లాన్ చట్టం యొక్క ప్రధాన ఉద్దేశాన్ని అమలు చేసి దళిత గిరిజన జీవితాల్లో మార్పు తీసుకువస్తేనే ఆ చట్టానికి అర్థం, పరమార్థం ఉంటుందని అన్నారు. ఎస్సీ ఎస్టీ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడానికి సబ్ ఎ÷-లాన్ చట్టాన్ని ఎంత సీరియస్ గా అమలు చేయాలో ఉన్నత అధికారులు మనసుపెట్టి ఆలోచన చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని అమలు చేయడానికి యాక్షన్ ప్లాన్ తయారు చేసిన తర్వాత అన్ని శాఖల అధికారులకు నిధుల కేటాయింపు, ఖర్చు పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని వెల్లడించారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను కేటాయించే విషయంలో అధికారులు విద్యాభివృద్ధికి ప్రత్యేక దృష్టి కేటాయించాలని తర్వాత కమ్యూనిటీ హాల్స్ అంతర్గత రహదారులు, డ్రైనేజీ నిర్మాణాల కోసం ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎస్సీ ఎస్టీల భూములను అభివృద్ధి చేయడానికి ఇందిరా జల ప్రభ పథకం అమలు కోసం అధికారులు యాక్షన్ ఎ÷-లాన్ తయారు చేయాలని సూచించారు. మైనర్ ఇరిగేషన్ శాఖ అధికారులు దళిత, గిరిజనుల వ్యవసాయం కోసం కావలసిన నీటి వనరులను సమకూర్చడానికి బోర్లు వేయించాలని, భూగర్భ జలాలు పెరగడానికి చెక్ డ్యాముల నిర్మాణం చేయాలని చెప్పారు. పోడు సాగు చేసుకునే ఆదివాసి రైతులకు ఆదాయం వచ్చే విధంగా , అడవిని కాపాడుకునే విధంగా ఫామ్ ఆయిల్, పండ్ల తోటల పెంపకం, అంతర్గత పంటల సాగుకు డిజైన్ చేయాలని సూచించారు. అడవి ? ఆదాయం రెండు ఉండే విధంగా కొత్త పథకాలను తీసుకురావాలని సూచించారు. స్థానికులు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల కేటాయింపు, నిధుల ఖర్చు గురించి అధికారులను అడిగి ఆరా తీశారు. గతం మాదిరిగా కాకుండా ప్రజా ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ సబ్ ఎ÷-లాన్ చట్టం ప్రకారంగా 24 శాతం నిధులు ఎస్సీ ఎస్టీల అభ్యున్నతి కోసం ఖర్చు పెట్టడానికి అధికారులు కచ్చితంగా దృష్టి సారించాలని చెప్పారు. అన్ని శాఖల అధికారులతో అవగాహన కార్యక్రమం నిర్వహించిన తర్వాత ప్రతినెల సబ్ ఎ÷-లాన్ చట్టం అమలు, నిధుల వ్యయంపై శాఖల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించి ఆర్థిక శాఖ నుంచి పర్యవేక్షణ చేయాలని సూచించారు.

## శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి గుడి ప్రారంభోత్సవం



**తలకొండపల్లి ఆగస్టు 29 (చైతన్య గళం):** ఈ రోజు తలకొండపల్లి మండలం పరిధిలోని గట్టు ఇప్పలపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి గుడి ప్రారంభోత్సవం మరియు పూజా కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ తలకొండపల్లి మండలంవర్కింగ్ ప్రెసిడెంట్ టి.చంద్రశేఖర్ రెడ్డి. ఈ కార్యక్రమం లో ఉస్సేన్,రాజేందర్,భాస్కర్, నర్సింహా, అంజయ్య,రాములు, కృష్ణ, రమేష్, సురేష్, శేఖర్, మహేష్,జాన్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## వెల్దండ మండల కేంద్రంలో ఘనంగా బోనాల వేడుకలు



**వెల్దండ ఆగస్ట్ 29 (చైతన్య గళం):** వెల్దండ మండల కేంద్రంలో గురువారం వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు ఆయా దేవాలయాలను సర్వ సుందరంగా విద్యుత్ దీపాలు పచ్చని తోరణాలు. పుష్పాలతో శోభాయమానంగా అలంకరించి గ్రామదేవతలకు అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించరు సాయంత్రం. మొదటగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ నుండి సర్కారు బోనంతో బయలుదేరి మహిళలు నూతన వస్త్రాలు ధరించి బోనం కుండలతో బొడ్రాయి వద్దకు చేరుకున్నారు మేళ తాళాలు డప్పు వాయిద్యాలు నడుమ పోతురాజుల విన్యాసాలు నృత్యాల మధ్య మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో తిరిగి అమ్మవార్లకు పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో వెల్దండ గ్రామ మాజీ సర్పంచ్ యన్నం భూపతి రెడ్డి పంచాయతీ కార్యదర్శి గిరి మాజీ ఎంపీటీసీ వై విజేందర్ రెడ్డి సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్. క్యాసారపు వెంకటయ్య. జంగిలి యాదగిరి శంకర్. కృష్ణ ముదిరాజ్. శ్రీను ముదిరాజ్.పుల్లయ్య పిల్లి దేవేందర్. రంగయ్య గ్రామ ప్రజల తోపాటు తదితరులు ఉన్నారు

# ఘనంగా హరికృష్ణ వర్ధంతి



**హైదరాబాద్ ఆగస్ట్ 29 (చైతన్య గళం):** గురువారం ఎన్‌టిఆర్ భవన్‌లో పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి నందమూరి హరికృష్ణ 6వ వర్ధంతి కార్యక్రమాన్ని ఎన్‌టిఆర్ భవన్‌లో తెలంగాణ తెలుగుదేశం పార్టీ నిర్వహించింది. హరికృష్ణ చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ నాయకులు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పొలిట్‌బ్యూరో సభ్యులు, జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు మాట్లాడుతూ... మచ్చలేని వ్యక్తి ఎన్‌టిఆర్. ఆయన పుత్రునిగా జన్మించడం నందమూరి హరికృష్ణ ఆదృష్టం. కౌరవ, పాండవ యుద్ధంలో సాక్షాత్తు నారాయణ అవతారమైన శ్రీకృష్ణ భగవానుడే రథసారధిగా ఉండటం జరిగింది. తెలుగు ప్రజల ఆరాధ్యద్కెవం ఎన్‌టిఆర్ తెలుగుదేశం పార్టీని ప్రారంభించి విద్యావంతులకు, యువకులకు టికెట్‌లను ఇచ్చి డబ్బులు ఖర్చు లేకుండా శాసనసభ, లోక్‌సభలకు పంపారు. అప్పటి వరకు ఢిల్లీలో మదరాసీలుగా పిలవబడే తెలుగు ప్రజలకు ఎన్‌టిఆర్ ఒక ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చారు. అలాంటి పెద్దాయనకు నందమూరి హరికృష్ణ కుమారు నిగానేకాక ఎన్‌టిఆర్ ఉపయోగించిన చైతన్య రథాన్ని జాగ్రత్తగా ముందుకు తీసుకెళ్లిన వ్యక్తి మన నాయకుడు హరికృష్ణ. హరికృష్ణ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నేను కూడా శాసనసభ్యునిగా ఉండటం జరిగింది. ఆయన రవాణా శాఖ మంత్రిగా ఉన్నప్పుడు రైతులకు మేలు కలిగించేలా ట్రాక్టర్‌లపై పన్ను ఎత్తివేశారు. మహిళలకు ఉద్యోగావకాశాలను కల్పించే నిర్ణయం తీసుకున్నారు. పొలిట్‌బ్యూరో సభ్యునిగా, రాజ్యసభ సభ్యునిగా సేవలందించారు. పార్టీకి కష్టాలు వచ్చినప్పుడు హరికృష్ణ, బాలకృష్ణ, ఎన్‌టిఆర్ కుటుంబం అంతా పార్టీ వెంబడే నిలిచింది. రాబోయే రోజులలో గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ చేపట్టబోయే సభ్యత్వంలో కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని సభ్యత్వాన్ని విజయవంతం చేసి రాష్ట్రంలో తెలుగుదేశం కుటుంబాన్ని పెద్ద ఎత్తున పెంచుకుని పార్టీని ముందుకు తీసుకెళ్లడమే హరికృష్ణకి మనం అర్పించే నిజమైన నివాళి అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి టి. జ్యోత్స్న, రాష్ట్ర పార్టీ నాయకులు అజ్మీరా రాజునాయక్, జివిజి నాయుడు, నెల్లూరి దుర్గాప్రసాద్, జగదీష్, తెలుగుమహిళా నాయకులు సురేఖ, టి.విజయలక్ష్మి, డి. మాల్యావతి, ఎం.స్వాతి చౌదరి, బి.ఎ.నాయుడు, మండవ వెంకటేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ సుఖ సంతోషాలతో

# పాడిపంటలతో అభివృద్ధి చెందాలి

**-ఆమనగల్లు మున్సిపాలిటీలో పోచమ్మ బోనాల్లో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా**



**ఆమనగల్లు ఆగస్ట్ 29 (చైతన్య గళం):** ప్రజలు రైతులు సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్, కడ్తాల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా పేర్కొన్నారు. గురువారం బోనాల ఉత్సవాల్లో భాగంగా ఆమనగల్ మున్సిపాలిటీలో పోచమ్మ బోనాలు ఉత్సవాల్లో గ్రామస్తులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు రైతులకు ప్రతి ఒక్కరికి అండదండగా ఉండి ప్రతి సేవా కార్యక్రమాలు నిర్వహించిన ఘనత కేవలం బిఆర్ఎస్ ప్రభుత్వందేనని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని తెలిపారు. గ్రామాల్లో కులమతా లకతీతంగా బోనాల పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. అందరి మదిలో గ్రామ దేవతలను తలచుకుంటే కొంతమేరకు మనకు మంచి జరుగుతుందని తెలియజేశారు. ఎలాంటి గొడవలకు తావు ఇవ్వకుండా యువకులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బోనాల పండుగ తెలంగాణలో ఘనంగా జరుగుతుందని ఈ రాష్ట్రంలో తప్ప ఏ ఇతర రాష్ట్రాల్లో కూడా బోనాలు పండగ నిర్వహించుకోరని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు యనమల రమేష్, మల్లయ్య, దేవేందర్, నరసింహ, దేవేష్, చెన్నకేశవులు, రాజు, మహేష్, సతీష్, ప్రకాష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శంగా తీజ్ వేడుకలు






**కడ్తాల్ ఆగస్టు 29 (చైతన్య గళం):** గిరిజన సోదరులు అత్యంత వైభవంగా నిర్వహించిన తీజ్ వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గిరిజన సాంప్రదాయ సంస్కృతిక అనవాయితీగా వస్తున్నా ఆషాడమాసంలో తీజ్ పండుగ ప్రపంచ దేశానికి ఆదర్శంగా తీసుకోవాలని పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కడ్తాల్ మండలం గాన్గుమర్ల తండా గ్రామంలో తీజ్ బంజారా పండుగ ఊరేగింపు ఉత్సవాల్లో ముఖ్య అతిథులుగా హాజరైన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎమ్మెల్యే మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్, ప్రజాప్రతినిధులు పాల్గొన్ని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామంలో కనుల పండువగా తీజ్ వేడుకలు పెద్ద ఎత్తున 9 రోజులు సీత పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. పండుగ వేడుకలు సంబరాలకు రాజకీయ నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు. నాయకులు మహిళల చిన్నలు పెద్దలు తారతమ్యం లేకుండా పెద్దలు నాయకులు కార్యకర్తలు అభిమానులు యువకులు సైతం వినూత్న రీతిలో తండా యువత పెద్దలకు ఆకర్షణీయమైన దుస్తులు ధరించి మహిళలు తీజ్ పండుగ వేడుకలు సందర్భంగా చివరి రోజుకు ఆనంద ఉత్సాహాలతో తాండ వాతావరణం ఆటల పాటల, గిరిజన నృత్యాలు చేస్తూ ర్యాలీ నిర్వహించి పండుగ వేడుకలు ఉత్సవంగా జరుపుకున్నారు. తీజ్ వేడుకలు చూడటానికి తండోప తండాలు కదిలి రోడ్డు నిండా మారుమ్రోగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ... ప్రపంచ దేశానికి తీజ్ పండుగ గిరిజనులకు ఎంతో ఆనందకరమైన అన్నారు. తెలంగాణ సంస్కృతి ప్రపంచానికి చాటిన లంబాడి అనవాయితీగా వస్తున్నా మొలకల పండుగ తీజ్ ప్రపంచ దేశానికి ఆదర్శంగా నిలవాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఆడపిల్లలు చిన్నలు, పెద్దలు, అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో పిల్లలు ఉయ్యాలలో ఆడుతూ ప్రత్యేక పాటలు పాడుతూ నృత్యం చేస్తూ కార్యక్రమం విశేషంగా ఆకట్టు నున్నది. గోధుమలు చిన్న చిన్న బుట్టిలలో మట్టి ఎరువు వేసి ప్రత్యేక పాటలు పాడుతూ రోజు మూడు పూటలు నీళ్లు పోస్తూ మొలకెత్తు మొలకలను తీజ్ అన్నారు. పండుగ కేవలం పెళ్లి కాని ఆడపిల్లలు ప్రత్యేకం ఉపవాసాలు ఉండి ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారు. ఉత్సాహాలతో ఎంతో ఆకట్టుకున్నది. చిన్నలు పెద్దలు తారతమ్యం లేకుండా ఆనంద ఉత్సాహాలతో మునిగితేలుతున్నారు. మొలకల పండుగ వాతావరణంతో పదికాలాలపాటు గుర్తుండే విధంగామారుమ్రోగుతోందన్నారు. ఆయురారోగ్యాలతో వ్యవసాయం రంగంలో పాడిపంటలు అభివృద్ధి రావాలని ఆనాటి నుండి వస్తున్నా చరిత్రాత్మకంగా లంబాడీ తీజ్ పండుగ ఎంతో పవిత్రమైనది అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, సింగిల్ విండో చైర్మన్ గంప వేంకటేశ్ గుప్తా, జడ్పిటిసిలు దశరథ్ నాయక్, ఉప్పల వెంకటేష్, విజితా రెడ్డి, ఇన్స్పెక్టర్ శివప్రసాద్, మాజీ వైస్ ఎంపీపీ బావండ్లపల్లి ఆనంద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహా, డిసిసి అధికార ప్రతినిధి గుడురు శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు గుడురు లక్ష్మీనరసింహారెడ్డి, తులసి రామ్ నాయక్, శేఖర్ గౌడ్, హన్మనాయక్, గుడురు భాస్కర్, బిక్య నాయక్, యబిచ్చ నాయక్, రైతు సమన్వయ కన్వీనర్ జోగు వీరయ్య, యాదగిరి రెడ్డి, హిర సింగ్, టిక్ లాల్, లక్పతి నాయక్, శంకర్ నాయక్, లాయక్ అలీ, గ్రామ పెద్దలు నాయకులు కార్యకర్తలు అభిమానులు సభ్యులు. యువకులు తదితరులు పాల్గొన్నారు.

## భూదాన భూములను రక్షించాలి

**-సర్వోదయ మండలి ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ గిరి ప్రసాద్**



**వనపర్తి ఆగస్టు 29 (చైతన్య గళం):** ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో భూదాన భూములను రక్షించాలని రాష్ట్రసర్వోదయ మండలి మహబూబ్నగర్ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ గిరిప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు. వనపర్తి జిల్లా భూదాన భూములు కన్యాక్రాంతం కాకుండా రక్షించాలని గురువారం సర్వోదయమండలి వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆఫీస్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఏవో) భాను ప్రకాష్ కు వినతి పత్రం సమర్పించారు. జిల్లా కలెక్టర్కు వినతిపత్రం పంపుతామని భాను ప్రకాష్ చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 41 వేల ఎకరాల భూదాన భూములు ఉండగా, అందులో 10,000 ఎకరాలను పంపిణీ చేశారన్నారు. తక్కిన 31 వేల ఎకరాల్లో పలుచోట్ల భూములు ఆక్రమణలకు గురయ్యాయన్నారు. వాటిని రక్షించేందుకు పలు చర్యలు చేపట్టాలని కోరారు. ధరణి వెబ్సైట్లో 'భూదాన భూముల' సర్వే నెంబర్లకు ఎదురుగా 'భూదాన భూములు'అని నమోదు చేయాలన్నారు. దీనివల్ల ఆ భూములు కొనకుండా అమ్మకుండా అడ్డుకట్ట వేయాలన్నారు. పేదలు దున్నుకుంటున్న భూదాన భూములు మినహా భూస్వాములు ఆక్రమించుకున్న భూములను కలెక్టర్లు స్వాధీనం చేసుకోవాలని కోరారు. గ్రామాల్లో భూదాన భూముల వద్ద 'భూదాన భూముల'ని ఎమ్మార్వోలు బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. 'రాష్ట్రభూదాన యజ్ఞం బోర్డు' ఏర్పాటుకు ప్రతి జిల్లా కలెక్టర్ ప్రతిపాదన పంపాలని రాష్ట్ర సర్వోదయమండలి నిర్ణయించిందన్నారు. అందులో భాగంగా ఉమ్మడి జిల్లా లోని కలెక్టర్లకు వినతి పత్రాలు ఇస్తున్నామన్నారు, కలెక్టర్లు ప్రతిపాదనలు పంపితే 'రాష్ట్ర భూదాన యజ్ఞం బోర్డు' ఏర్పాటు కు రాష్ట్ర ప్రభుత్వం సుముఖంగా ఉందన్నారు. సర్వోదయమండలి జిల్లా అధ్యక్షుడు జే రమేష్, కమిటీ సభ్యుడు కే శ్రీరామ్, గోపాల్, నాయకులు గోపాలకృష్ణ, కాకం బాలస్వామి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రుణ మాఫీ చేయాలి

**-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు**



**వనపర్తి ఆగస్టు 29 (చైతన్య గళం):** సిపిఎం వనపర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ విజయ సింహా గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు, మేకల ఆంజనేయులు, ఏ. లక్ష్మి, సిపిఎం పట్టణ నాయకులు. పరమేశ్వారా చారి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో రెండు లక్షల వరకు రైతులు తీసుకున్న అప్పులను మాఫీ చేస్తామని వాగ్దానం చేసిందని. వాగ్దానంలో భాగంగా ఆగస్టు 15 వరకు 2 లక్షల రుణాలను మాఫీ చేస్తామని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి చాలెంజ్ చేశారని చెప్పారు .కానీ 50% రైతులకు మాత్రమే రుణాలు మాఫీ అయ్యాయని, ఎలాంటి షరతులు లేకుండా బేసరత్తుగా 2 లక్షల వరకు రుణాలు మాఫీ చేయాలని వారు డిమాండ్ చేశారు. అడిగిన ప్రతి రైతుకు కొత్తగా రుణాలు అందజేయాలని డిమాండ్ చేశారు.రైతులు బ్యాంకుల చుట్టూ వ్యవసాయ శాఖ అధికారుల చుట్టూ తిరిగి తిరిగి కాళ్ళ అరిగిపోయే లా తిరుగుతున్న . తమ అప్పులు మాఫీ అయితావో లేదని రైతులు ఆందోళన పడుతున్నారని, బ్యాంకులు వ్యవసాయ అధికారులు సమన్వయంతో అప్పుల మాఫీ విషయంలో స్పష్టతనివ్వాలని. రేషన్ కార్డును పరిగణన లేకుండా అప్పు తీసుకున్న రైతులందరికీ రుణ విముక్తులను చేయాలని డిమాండ్ చేశారు.రైతు భరోసా తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతుల రుణమాఫీ విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అప్పుల మాఫీ విషయంలో స్పష్టత లేదని, బేసరత్తుగా రైతులందరికీ అప్పులు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు ఉమా కవిత నందిమల్ల రాములు మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు

## బెల్లయ్య నాయక్ కు ఘనస్వాగతం పలికిన మండ్లీ రాములు



**ఆమనగల్లు ఆగస్టు 29 (చైతన్య గళం):** తెలంగాణ గిరిజన కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్ కు మాజీ మండల అధ్యక్షులు మండ్లీ రాములు ఘన స్వాగతం పలికారు. మున్ననూరు చెంచు గూడలకు పర్యటనకు వెళ్తున్న బెల్లయ్య నాయక్ ఆమనగల్లు పట్టణ కేంద్రంలో పూలమాల శాలువాతో సత్కరించారు. అనంతరం స్థానిక సేవలాల్ మహారాజ్ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రవీందర్ నాయక్, కృష్ణ నాయక్, సురేష్ నాయక్, శ్రీధర్ నాయక్, అనిల్ నాయక్, జైరాం నాయక్, అలీమ్, దశరథ్ నాయక్, శంకర్ నాయక్, రాజ్ కుమార్, ఫరీద్, కుమార్ గౌడ్, గోపి, రాకేష్, తవూర్య నాయక్, గాజుల సురేష్, కిషన్ నాయక్ తదితులున్నారు.

## గత పది సంవత్సరాలు పాలించిన రైతులను నట్టేట ముంచి మోసం చేశాడని

**-నాగర్ కర్నూల్ పార్లమెంట్ మెంబర్ డాక్టర్ మల్లు రవి ధ్వజమెత్తారు**



**అచ్చంపేట ఆగస్టు 29 (చైతన్య గళం):** గురువారం అచ్చంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ట్రై కార్ చైర్మన్ డాక్టర్ తేజావత్ బెల్యానాయక్ తో కలిసి మీడియాతో చిట్ చాట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి రైతుల యోగక్షేమాలు తెలిసిన ఓ రైతుగా ఆగస్టు 15 నాటికి ప్రతి రైతుకు రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తానని ప్రకటించి, అదే విధంగానే అమలు చేసిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. కొన్ని సాంకేతిక కారణాల చేత కొంతమంది రైతులకు రుణమాఫీ కాలేదనేది వాస్తవమైనప్పటికీ సాంకేతిక లోపాలను సరి చేసేందుకు సీఎం జిల్లా వ్యవసాయ శాఖ అధికారులకు సరిచేయాలని ఆదేశాలు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు శాంతి వనంలో డిప్యూటీ సీఎం ఆధార్, రేషన్ కార్డులు చిన్న చిన్న అక్షర దోషాలు సరిచేస్తూ అర్హులైన ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ అవుతుందన్నారు. అధికారంలో ఉన్నప్పుడు గత ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తానన్న ఒక లక్ష రూపాయలను 10 ఏళ్ల పాటు కాలయాపన చేసి చేతులెత్తేసిన దుస్థితి వారిది అన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీలకు మూడు ఎకరాల భూమి ఇస్తనని మోసం చేసిన విషయం వాస్తవం కాదా అని ఘాటుగా విమర్శించారు. కేటీఆర్, హరీష్ రావులు రైతులకు మేమేదో మేలు చేశాం అన్నట్లుగా ముసలి కన్నీరు కారుస్తున్నారని, మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో అంతకుముందు జరిగిన శాసనసభ ఎన్నికల్లో ప్రజలు కర్రతో వాతలు పెట్టిన వారికి బుద్ధి రాలేదని, ఇకనైనా కళ్ళు తెరుచుకొని వాస్తవాలు మాట్లాడాలని మండిపడ్డారు.

# అమ్మ పేరుతో ఒక్కమొక్క ఉద్యాన కళాశాలలో వినూత్న కార్యక్రమం



**పెద్దమందడి ఆగస్టు 29 (చైతన్య గళం):** వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం లోని మోజర్ల ఉద్యాన కళాశాలలో అమ్మ పేరుతో ఒక్క మొక్క నాటే వినూత్న కార్యక్రమం చేపట్టారు. కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉద్యాన కళాశాల అసోసియేట్ డిన్ డాక్టర్ పిడిగం సైదయ్య ఆధ్వర్యంలో ప్రొఫెసర్లు, విద్యార్థులతో కలిసి 100 మొక్కలు పైగా నాటారు. ఈ సందర్భంగా డాక్టర్ పిడిగం సైదయ్య మాట్లాడుతూ... ప్రతి వ్యక్తి కనీసం తను పీల్చుకుంటున్న ఆక్సిజన్ కు సమానమైన ఆక్సిజన్ ఇచ్చేలా సంవత్సరానికి 6 మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా జీవితంలో అడుగడుగునా మొక్కలతో అనుబంధం కలిగిన ఉద్యాన విద్యార్థులు మొక్కలు నాటడంలో అందరి కంటే ముందు ఉండాలని కోరారు. నాటే ప్రతి మొక్క ఒక్క వృక్షంగా ఎదిగే వరకు బాగోగులు చూసుకోవాలని చెప్పారు. ప్రతి మొక్క అమ్మలాగా ఒక వ్యక్తికి కావాల్సిన సకల ఆక్సిజన్ ను, ఆహారాన్ని, ఇతర ఉత్పత్తులను ఇస్తుందని, అందుకే ప్రతి మొక్కను అమ్మలాగా గౌరవించి, పోషించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భారీ మొక్కల నాటడంలో భాగంగా గురువారం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రధానమంత్రి సెప్టెంబర్ ఒకటి నాటికి దేశంలో నిర్దేశించిన 80 కోట్ల మొక్కలు పూర్తి కావాలని, అదే విధంగా 2025 మార్చి నాటికి 140 కోట్ల మొక్కలు నాటడం పూర్తిచేస్తే భారతదేశం స్వచ్ఛమైన శ్వాస పీల్చుకుంటుందని అసోసియేట్ డీన్ పిడిగం సైదయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఓఎస్ఏ బి.రాజశేఖర్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు డాక్టర్ విద్య, బేబీ రాణి, ప్రొఫెసర్లు డాక్టర్ షాహనాజ్, డాక్టర్ పూర్ణిమ మిశ్ర, డాక్టర్ జె.శ్రీనివాస్, డాక్టర్ గౌతమి, చంద్రశేఖర్, వంద మంది విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.


## అమ్మ భాషకు అక్షరకూరు



**చైతన్య గళం న్యూస్ వనపర్తి జిల్లా :** తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా జీవశాస్త్ర ఉపాధ్యాయులు గంగవరం రామకృష్ణారెడ్డి మాతృభాషా అనేది అమ్మతో సమానమని భారతదేశంలో ప్రాంతాలను బట్టి మాతృభాషలు ఉన్నాయని ఏ ప్రాంత ప్రజలు వారి యొక్క ప్రాంతీయ భాషను తమ పిల్లలకు తప్పనిసరిగా నేర్పించాలని ఆయన అన్నారు మాతృభాషలను మర్చి పోయే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఒకవేళ మాతృభాషలను వీడినట్లయితే ఆ ప్రాంతంలో ప్రజల జీవన విధానానికి ప్రమాదం ఉంటుందని ఆయన అన్నారు, ఈ సందర్భంగా అమ్మ భాషకు అక్షరకూర్పు అను కవిత్వం ద్వారా తెలుగు భాష గొప్పతనాన్ని తెలియజేశారు. తెలుగు తెలుగని తెగ తేటగా దాటవేయకులి తెలుగు పలుకును ఏ నోట తేనెలొలుకును తెలుగులోని ఘాటును తెలుసుకో తాత తండ్రుడు లబాటను నడుచుకో తెలుగు తప్పిన వాడి తిప్పలు తెలుగు పై తప్పులాడు వాడికి కలుగును అప్పులు తప్ప తాగిన వాడి తప్పులు తెప్పలు తెప్పలు ఉండు తెలుగు నేర్చిన వాడి మనసు తేనెలొలుకుతెలుగే రా! తమ్మి మన జీవితపు వెలుగు -తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా పాఠకులకు శుభాకాంక్షలు

గంగవరం రామకృష్ణారెడ్డి (జీవశాస్త్ర ఉపాధ్యాయులు )

## CMRFచెక్కులు పంపిణీ చేసిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి



**వనపర్తి ఆగస్టు 29 (చైతన్య గళం):** చిన్నారెడ్డి మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గం నుండి 20 మందికి CMRF చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, కదిరే రాములు, నందిమల్ల యాదయ్య, కిరణ్ కుమార్,రాగి వేణు, వేనాచారి,బాబా,పెంటన్న యాదవ్,అబ్దుల్లా,ప్రవీణ్ రెడ్డి,పాండురావు,సురేష్ గౌడ్, దాసరాజు భాస్కర్, ఎల్లా స్వామి,అశోక్ రెడ్డి,ద్యారపోగు వెంకటేష్, గడ్డం వినోద్,వెంకటేష్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

## చీపునుంతల గ్రామంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం



**తలకొండపల్లి ఆగస్టు 29 (చైతన్య గళం):** వర్షకాలం సీజనల్ వ్యాధులు గ్రామాలలో వ్యాపిస్తున్నాయి అని గ్రహించి ప్రజలందరూ బాగుండాలని రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం చీపునుంతల గ్రామంలో ఈరోజు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. డాక్టర్ అఖిల్ డాక్టర్ అనిల్ మరియు కామినేని హాస్పిటల్ ఆధ్వర్యంలో 216 మందికి డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ బిపి షుగర్ జలుబు దగ్గు వైరల్ ఫీవర్ వంటి వ్యాధుల బారిన వారికి మందులు అందజేసీ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మాజీ వైస్ ఎంపీపీ ఎర్ర సువర్ణ జనార్దన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎర్ర నరోత్తం రెడ్డి, బత్తుల బాల కుమార్ గౌడ్, గోస్కే గిరి, బ్రహ్మ చారి, శేఖర్, తిరుపతి రెడ్డి, మధు, మల్లేష్, పర్వతాలు యాదవ్, యాది లాల్, తుమ్మలకుంట, మాజీ లక్ష్మణ్ నాయక్, దేవుల నాయక్, పండు నాయక్, పవన్, సాయినాథ్, కృష్ణ, పంచాయతీ కార్యదర్శి యాదగిరి, ANM ఆశావర్కర్లు గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రీడా దినోత్సవ వేడుకలు




**ప్రతినిధి/జఫర్గడ్:ఆగస్టు 29 (చైతన్య గళం):** మండల కేంద్రంలోని కూనూరు పాఠశాలలో ధ్యాంచంద్ పుట్టిన రోజు సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్వాజ్ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి ఏదో ఒక క్రీడలో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సాయి కుమార్, ఇతర ఉపాధ్యాయులుతదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇదమ్మ తల్లి బోనాల పండుగ వేడుకలు



**కల్వకుర్తి, ఆగస్టు 29 (చైతన్య గళం):** కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామంలో ఇదమ్మ తల్లి బోనాల పండగ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. బుధవారం మహిళలు బోనాలను అలంకరించుకుని పోతురాజుల విన్యాసాల మధ్య బోనాలను ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించి. పూజలు చేశారు. ఈ వేడుకల్లో నాయకులు తాళ్ళ సురేష్ గౌడ్, పాండు, ఆంజనేయులు, నరసింహ, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.